క్లుప్తంగా

పార్కింగ్ స్థలాల పరిశీలన

రామాయంపేట(మెదక్): రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో తీవ్ర తరమవుతున్న ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు స్థానిక పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, ఎస్‌ఐ రంజిత్ పట్టణంలో పర్యటించి ఆటోలు, ఇతర వాహనాలు, అంబులెన్సుల పార్కింగ్ కోసం బీసీఎస్ఎల్ కార్యాలయం పక్కనే కేటాయించిన ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తాము సూచించిన పార్కింగ్ స్థలంలోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. ఇతర చోట్ల వహనాలు నిలిపితే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు. ఈ మేరకు ఎంపిక చేసిన స్థలాన్ని చదును చేయించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


పనులు పరిశీలిస్తున్న ఏఈ ప్రభాకర్

కౌడిపల్లి(నర్సాపూర్): మండల పరిధిలోని బూరుగడ్డలో గురువారం సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ తాటి అంజమ్మనర్సింలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి ఎస్‌డీఎఫ్ (స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్)రూ. 20లక్షలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ రూ.5లక్షలు మంజూరు కావడంతో గ్రామంలోని ఆయా కాలనీలలో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కౌడిపల్లి(నర్సాపూర్): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్సాపూర్ సీఐ షేక్‌లాల్ మధార్ అన్నారు. గురువారం కౌడిపల్లి పీఎస్‌ను పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మోబైల్ వినియోగించేవారు ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దన్నారు. ఇతరులకు ఓటీపీ చెప్పవద్దని సూచించారు. లాటరీ తగిలిందని వివరాలు చెప్పాలని అడుగుతూ మోసాలకు పాల్పడేవారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శివప్రసాద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

కౌడిపల్లి(నర్సాపూర్): ఈ నెల 15న కౌడిపల్లిలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, యూత్ అధ్యక్షుడు చంద్రం క్రిష్ణాగౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలివచ్చి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

రామాయంపేట(మెదక్): కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని ప్రగతి ధర్మారంలో కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బండారి శ్రీనివాస్‌గౌడ్ ఉపాధ్యక్షునిగా నక్కని రాజు, ప్రధాన కార్యదర్శిగా దూదేకుల షాదుల్, కార్యదర్శిగా గౌస్, కోశాధికారిగా వడ్ల రవి, సలాహదారులుగా నాగరాజు ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు శ్యాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, నాయకులు ఉడుత రాజేశం, రామా గౌడ్, బండాకి కిషన్, కమార్, రాజు పాల్గొన్నారు.

నేడు కవి సమ్మేళనం

మెదక్ మున్సిపాలిటీ: నేడు మెదక్‌లో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు రచయితల సంఘం జిల్లా అధ్యక్షురాలు ముత్తిగారి కవిత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక టీఎన్జీఓ భవన్‌లో తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రచయితలు, కవులు, శ్రోతలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

50వ రోజుకు ఆత్మ గౌరవయాత్ర

చేగుంట(తూప్రాన్): దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు చెరకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మగౌరవయాత్ర గురువారం నాటికి 50వ రోజుకు చేరుకుంది. గురువారం కర్నాల్‌పల్లి గ్రామంలో నిర్వహించిన యాత్రలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, ఆగం, వడ్ల నవీన్, స్టాలిన్‌నర్సింలు, శ్రీనివాస్, రాజు, ఫకీర్ పాల్గొన్నారు.

దాడి ఘటనలో ఒకరిపై కేసు

అల్లాదుర్గం(మెదక్): ముస్లాపూర్ గ్రామానికి చెందిన ఇప్ప జగన్మోహన్‌పై అదే గ్రామానికి చెందిన శంకర్ దాడి చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌రెడ్డి గురువారం తెలిపారు. పెద్దనాన్న కొడుకు అయిన శంకర్‌ను పెట్రోల్ తీసుకురమ్మని జగన్మోహన్ సూచించాడు. పెట్రోల్ తేవడంలో ఆలస్యం కావడంపై ప్రశ్నించాడు. దీంతో తాగిన మైకంలో శంకర్ కర్రతో జగన్మోహన్‌పై దాడి చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు శంకర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


మనోహరాబాద్: చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. గురువారం మనోహరాబాద్ మండలంలోని పోతారం, పర్కిబండ, గౌతోజీగూడెం, తుపాకులపల్లి గ్రామాలకు చెందిన పలువురికి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో శివ్వంపేట్ పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణాగౌడ్, సర్పంచ్‌లు పూల అర్జున్, మాధవరెడ్డి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్‌లు కాయితమ్మ, రేణుకుమార్, నాయకులు నాగభూషణం, గణేష్, కాయితయ్య, నరహరి, నందకిషోర్, డప్పు కృష్ణ, ప్రభాకర్, అశోక్ పాల్గొన్నారు.

అన్ని మతాలకు ప్రాధాన్యం...

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వం అన్ని మతాలకు ప్రాధాన్యత కల్పిస్తుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మగ్దుంపూర్ మసీదులో కేహెచ్‌ఆర్ సోషల్ వేల్ఫర్ వ్యవస్థాప అధ్యక్షుడు కల్లూరి హన్మంతరావు ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందులో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సోము అశోక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుధీర్‌రెడ్డి, సాదాక్, షేక్‌అలీ పాల్గొన్నారు.

దళితులకు శాశ్వత భూపట్టాలు ఇవ్వాలి


మాట్లాడుతున్న కొప్పు భాష

నర్సాపూర్: అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఈ నెల 14న సీఎం కేసీఆర్ ఆవిష్కరించడాన్ని నిరసిస్తూ బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో గురువారం నర్సాపూర్‌లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటివరకు సీఎం కేసీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేయలేదన్నారు. రాబోయె ఎన్నికల్లో దళితుల ఓట్లను దండుకోవాలని ఉద్దేశంతోనే అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణను చేపట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో 24లక్షల ఎకరాల అసైన్డ్ భూములను దశాబ్దాల నుంచి దళితులు సాగు చేసుకుంటున్నారని, వారందరికీ ఆయా భూములకు శాశ్వత పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లి గోపి, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, దళితమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్, మెదక్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు

మెదక్‌మున్సిపాలిటీ: చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని మెదక్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చింతల నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్‌రావు అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని సరస్వతి కాన్వెంట్ హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తట్టుకొని నెగ్గాలంటే కష్టపడి చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నగదు, పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కర్నె ప్రభాకర్, ప్రిన్సిపాల్ సుమిత్ర, డైరెక్టర్లు దత్తు, శ్రీవిద్య, స్కూల్ టీచర్లు పద్మలత, పోచయ్య, కుమార్, జమీల్, మౌనిక, శోభ, గంగాధర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను చేపడతాం

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలోని ఆయా వార్డుల్లో అభివృద్ధి పనులను త్వరలోనే చేపడతామని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతశేఖర్‌గౌడ్ అన్నారు. గురువారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలో అండర్ డ్రైనేజీ నిర్మాణాలు, సీసీ రోడ్డు పనులను చేపడతామన్నారు. మనోహరాబాద్ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ నర్సింలు, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, ఎంపీటీసీ లత, నాయకులు వెంకట్‌గౌడ్, కృష్ణాగౌడ్, సురేందర్, సాయిరాం, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత


చెక్కు అందజేస్తున్న సునీతారెడ్డి

నర్సాపూర్: ఆపదలో ఉన్నవారు సీఎం రిలీఫ్‌ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితారెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్, హత్నూర మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సాగు చేస్తున్న వారికే పట్టాలు ఇవ్వాలి

నర్సాపూర్: భూములు సాగు చేస్తున్న రైతులకే పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి టీఎం కాలేక్ డిమాండ్ చేశారు. మండలంలోని నత్నాయిపల్లి గ్రామ పరిధిలోని ధర్మారం భూములను సాగు చేస్తున్న పలువురు రైతులతో కలిసి గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మారం గ్రామంలోని 1నుంచి 31 సర్వే నంబర్లలో 653 ఎకరాల 16గుంటల భూమిని నత్నాయిపల్లికి చెందిన 70మంది రైతులు, గుమ్మడిదల్లకు చెందిన 36మంది, శేరిఖాన్‌పల్లికి చెందిన 15 మంది రైతులు, మంగంపేటకు చెందిన పది మంది రైతులతో పాటు పలువురు రైతులు 1995 నుంచి సాగు చేస్తున్నారన్నారు. ధర్మారం భూములు తమవేనని హైదరాబాద్‌కు చెందిన కొందరు జిల్లా కోర్టులో కేసు వేశారని చెప్పారు. 2003లో అధికారులు భూములను పరిశీలించి ప్రభుత్వ భూములేనని పంచనామా నిర్వహించి నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. అధికారుల నివేదిక ఆధారంగా సదరు భూములను ప్రభుత్వ భూములుగా నిర్ధారిస్తూ కోర్టు తీర్పు వెలువరించిందన్నారు. దీంతో ధర్మారం భూములపై కన్నేసిన కొంతమంది వ్యక్తులు ప్రస్తుతం ఆయా భూములకు పట్టాలు పొందాలని కుట్రలు చేస్తున్నారని కాలేక్ తెలిపారు.

సీపీఐ మండల కార్యదర్శి సస్పెన్షన్

నర్సాపూర్: నర్సాపూర్ మండల సీపీఐ కార్యదర్శిని సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టీఎం కాలేక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ మండల కార్యదర్శి, పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జాజాల దుర్గయ్య ఇటీవల పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో తాము భూపోరాటం చేస్తుండగా దుర్గయ్య కొందరితో కుమ్మక్కయి పార్టీకి చెడ్డపేరు తేవడంతో పాటు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినందున పార్టీ జిల్లా కౌన్సిల్‌లో చర్చించి జాజాల దుర్గయ్యను సస్పెన్షన్ చేసినట్లు టీఎం కాలేక్ తెలిపారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

చిన్నశంకరంపేట(మెదక్): ప్రతిఒక్కరూ కంటిపరీక్షలు చేయించుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ లక్ష్మిశంకరయ్యతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో చిన్నశంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి, మల్లుపల్లి ఉపసర్పంచ్ శ్రీకాంత్, జీవన్, బీఆర్ఎస్ నాయకులు గణేష్, నరేష్, రమేష్‌గౌడ్, ఏమ చంద్రం, శ్రీమన్ పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని అనంతసాగర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు కంటివెలుగు వరంలాంటిదని తెలిపారు. కంటివెలుగు వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిసిద్దిరాములు వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి లింగోజిగూడలో గురువారం కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ రవినాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోచమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు కవిత, అంజలి, శోభ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పురం నవనీతరవి అన్నారు. గురువారం మండలంలోని కాళ్లకల్‌లో కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ నత్తి మల్లేష్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పురం మహేష్, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, ఎంపీఓ లక్ష్మీ నర్సయ్య, పీహెచ్‌సీ వైద్యులు ఆనంద్, ప్రియాంక, ఎంపీటీసీ నత్తి లావణ్య, కార్యదర్శి శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): అంధత్వ నివారణకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఏదులపల్లి గ్రామంలో రెండవ విడత కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూమయ్య, ఇంద్రారెడ్డి, డాక్టర్ సౌజన్య గ్రామస్తులు పాల్గొన్నారు.


వెల్దుర్తి: కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్

కారుణ్య నియామకపత్రం అందజేత


నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: ఇటీవల మున్సిపల్ కార్యాలయం సమీపంలోని పెట్రోల్ పంపు వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు యాదమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే.. కాగా ఆమె కుమారుడైన భరత్‌కుమార్‌ను కారుణ్య నియామకం ద్వారా పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా మున్సిపల్ కార్యాలయంలో నియమించారు. ఈ మేరకు నియామకపు ఉత్తర్వులను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రాగి అశోక్ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

నర్సాపూర్: అంగన్‌వాడీ టీచర్లకు గురువారం స్థానిక రైతువేదికలో ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నర్సాపూర్, శివ్వంపేట, కౌడిపల్లి, చిలిపిచెడ్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు రెడ్డిపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఘువరన్ సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు సరళకుమారి పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న వైద్యులు

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్


ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

పాపన్నపేట(మెదక్): మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. పాపన్నపేట మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొని ముస్లింలకు పండ్లు అందజేసి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తిగౌడ్, కోఆప్షన్ సభ్యులు గౌస్, నిజాం, హఫీజ్, ఖుర్షీద్, జగన్, కుబేర్, విష్ణువర్ధన్‌రెడ్డి, దుర్గయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

గన్యాతండాలో భూముల పరిశీలన

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని గన్యాతండా శివారులోని ఆటవీశాఖకు చెందిన భూములతో పాటు గిరిజనుల భూములను గురువారం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌వర్మ, డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్‌కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గన్యాతండా శివారులోని 204 సర్వే నెంబర్‌లోని ఆటవీశాఖ భూములను, గిరిజనుల భూములను, హద్దులను పరిశీలించామన్నారు. కొంతకాలంగా 204 సర్వే నెంబర్‌లో భూములను సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న పలువురు గిరిజనుల పేర్లు ధరణిలో రాకపోవడంతో భూముల వివరాలు సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్వేయర్ రవిప్రసాద్, సర్పంచ్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

శివ్వంపేట(నర్సాపూర్): ఆపదలో ఉన్న పేదలకు అండగా ఉంటామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చండి గ్రామ సర్పంచ్ ఉమా భర్త అనిల్‌ప్రసాద్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం కుదుటపడేంతవరకు మెరుగైన చికిత్స అందించేందుకు తనవంతు సహాయం చేస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్లం, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లాయక్, యాదగౌడ్, బాపురావు, ముత్యంరెడ్డి, చింత స్వామి, శ్రీశైలం, వీరేష్, బలవంతరెడ్డి, వీరేష్, నాగులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం.. భారతదేశానికే గర్వకారణం

తూప్రాన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ప్రతిష్ఠించడం దేశానికే గర్వకారణమని మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం అంబేడ్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ నుంచి పాదయాత్రగా తరలివెళ్తున్న పడాలపల్లి గ్రామానికి చెందిన లంబ రాజుయాదవ్, కనుకుంట సుదర్శన్, యాదగిరి, ఐలేష్‌ను చైర్మన్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సత్యలింగం, బొంది వెంకట్‌గౌడ్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు పసుల నర్సింగరావు, నాయకులు సర్గల శ్రీనివాస్, మామిడి మహేష్, ప్రవీణ్, పోచేందర్, సాయి, కృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ హర్షణీయం

చేగుంట(తూప్రాన్): దేశంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించడం గొప్ప విషయమని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు వెంగళ్‌రావు అన్నారు. చేగుంటలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమలయ్యే సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నందునా మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి జయరాజ్ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలపై సమీక్ష నిర్వహించారు.

గుంతలో పడిన కారు, ముగ్గురికి గాయాలు



చేగుంట(తూప్రాన్): ప్రమాదవశాత్తు కారు కాలువ గుంతలో పడిన సంఘటన మండలంలోని రుక్మాపూర్ శివారులో గురువారం చోటు చేసుకుంది. దుబ్బాక నుంచి చేగుంట వైపు వెళ్తున్న కారు చెరువులు నింపేందుకు ఏర్పాటు చేసిన కాలువ గుంతలో పడింది. బెలూన్ తెరుచుకోవడంతో కారులో ప్రయాణిస్తున్న సుధామ, ప్రతాప్, అఖిల్ గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న ఎస్‌ఐ సంఘటనాస్థలానికి చేరుకొని కారును బయటకు తీయించారు. క్షతగాత్రులకు తూప్రాన్ ఆస్పత్రిలో చికిత్స చేయించి బంధువులకు సమాచారం అందించినట్లు ఎస్‌ఐ తెలిపారు. కారు డ్రైవర్ కాలువ నిర్మాణం గమనించకపోవడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు.

దొంగతనం కేసులో ఇద్దరికి జైలు

చేగుంట(తూప్రాన్): దొంగతనం కేసులో ఇద్దరు నిందితులకు జైలు శిక్ష విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రీటాలాల్‌చంద్ తీర్పు వెలువరించినట్లు ఎస్‌ఐ ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. 2022 డిసెంబర్‌లో రామంతపూర్‌లో జరిగిన మూడు దొంగతనాల కేసులో తూప్రాన్ పట్టణానికి చెందిన నిందితులు సిరిగిరి పోచయ్య, తొంట నర్సయ్య నేరం రుజువు అయింది. దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులకు నాలుగు నెలల జైలు శిక్షతో పాటు రూ. ఐదు వందల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన చేగుంట ఎస్‌ఐ ప్రకాశ్‌గౌడ్ కోర్టు కానిస్టేబుల్ లక్ష్మిపతిని ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని అభినందించారు.

ముగ్గురిపై దాడి

అల్లాదుర్గం(మెదక్): ఇరువర్గాల ఘర్షణలో ముగ్గురుపై దాడి చేసిన సంఘటన రెడ్డిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. అల్లాదుర్గం గ్రామానికి చెందిన కిషోర్, ఎజాజ్, సాయితేజ గౌడ్‌తో పాటు స్నేహితులు ఎల్లమ్మ ఆలయం వద్ద బుధవారం మధ్యాహ్నం విందు చేసుకుంటున్నారు. పక్కనే రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రజినీకాంత్ తన స్నేహితులు విందు చేసుకుంటున్న క్రమంలో చిన్నపాటి గొడవ చోటుచేసుకుంది. రాత్రివేళ రజినీకాంత్ ఎజాజ్‌ను రాజీకి రెడ్డిపల్లి శివారుకు పిలిచారు. దీంతో కిషోర్, సాయితేజ గౌడ్ కలిసి వెళ్లారు. అప్పటికే కాపుకాసిన రజినీకాంత్, తన స్నేహితులతో ఎజాజ్ తలపై బీరు సీసాతో దాడి చేయడంతో తీవ్ర గాయమైంది, కిషోర్ కడుపులో సైతం సీసాతో పొడవడంతో గాయపడ్డాడు. సాయితేజ గౌడ్ పై కర్రలతో దాడి చేశారు. కిషోర్ ఫిర్యాదు మేరకు రజినీకాంత్, రాములు కార్తీక్, పవన్, వివేక్, నితిన్‌రెడ్డి లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు.

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రచారానికి తరలాలి


మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): త్వరలో నిర్వహించే కర్ణాటక ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తరలివెళ్లాలని పీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని వడియారం గ్రామంలో శ్రవణ్‌కుమార్‌రెడ్డి తన నివాసంలో గురువారం కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు గుర్బర్గాతో పాటు ఉత్తర కన్నడ జిల్లాల్లో తనకు ప్రచార బాధ్యతలు అప్పగించారన్నారు. తనతో పాటు దుబ్బాక నియోజకవర్గ ముఖ్య నాయకులను కర్ణాటక ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు పెంటారెడ్డి, సీనియర్ నాయకులు రాంరెడ్డి, మధుసూదన్, శ్రీధర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, బలరాం, కమలాకర్, సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **కొనసాగుతున్న దీక్షలు**

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధనకు రామాయంపేటలో చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 18వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ రామాయంపేట ప్రజల చిరకాల కోరికగా మిగిలిపోయిన రెవెన్యూ డివిజన్ సాధించేవరకు విశ్రమించబోమన్నారు.

◆ **బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి**

శివ్వంపేట(నర్సాపూర్): అంబేడ్కర్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని దళితనాయకుడు, ఆత్మకమిటీ డైరెక్టర్ రాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి బైక్ ర్యాలీలు చేపట్టి నర్సాపూర్‌కు ఉదయం 10 గంటల వరకు చేరుకోవాలని సూచించారు. రెడ్‌పోర్ట్ నుంచి పిల్లల పార్క్ వరకు బైక్‌ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు.

◆ **ముదిరాజ్ సంఘం కమిటీ ఎన్నిక**

కొల్చారం(నర్సాపూర్): ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం మండల కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా రంగంపేటకు చెందిన సార యాదగిరి, కొంగోడుకు చెందిన దగ్గ మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన చింతలగారి కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు చంటయ్య, కృష్ణ, కాశీనాథ్, సుదర్శన్, కిష్టయ్య పాల్గొన్నారు.

◆ **బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి**

కొల్చారం(నర్సాపూర్): బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాతూరి దయాకర్‌గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కిష్టాపూర్ ఒకటో బూత్‌లో బూత్ స్థాయి సశక్తికరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామశక్తి కేంద్రం ఇన్‌చార్జి చంద్రశేఖర్, నాయకులు ఉషయ్య, దుర్గాగౌడ్, సతీష్, దుర్గేష్ పాల్గొన్నారు.

◆ **నేడు అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ**

రేగోడ్(మెదక్): మండలంలోని టి.లింగంపల్లిలో శుక్రవారం అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు ఆనందం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

◆ **అంబేడ్కర్ చిత్రపటం అందజేత**

శివ్వంపేట(నర్సాపూర్): తహసీల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత చిత్రపటం లేకపోవడం బాధాకరమని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి చెట్లపల్లి యాదగిరి అన్నారు. ఈ మేరకు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఉప తహసీల్దార్ ప్రభుదాస్‌కు గురువారం అందజేశారు. జిల్లాలోని ప్రతి తహసీల్దార్ కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటాలు ఏర్పాటు చేసేవిధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

◆ **ఎమ్మెల్యేపై డీజీపీకి ఫిర్యాదు**

పాపన్నపేట(మెదక్): మెదక్ ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి కాన్వాయ్‌పై డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల మండలంలోని ఎల్లాపూర్ వద్ద ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి కాన్వాయ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, మాజీ సీడీసీ చైర్మన్ సిద్దరాంరెడ్డి అంత్యక్రియలకు వెళ్లివస్తున్న తనకు గంట పాటు కాన్వాయ్‌తో ఇబ్బంది కలిగిందని శశిధర్‌రెడ్డి తెలిపారు. తనతో పాటు వాహనదారులకు సైతం ఇబ్బంది కలిగించినందునా ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డీజీపీ, ఐజీ, జిల్లా ఎస్పీ, డీఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

◆ **రుణాలను సద్వినియోగం చేసుకోవాలి**

రామాయంపేట(మెదక్): బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మల్లేశం అన్నారు. గురువారం గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్సింగి మండలంలోని శేరిపల్లిలో 45 సంఘాలకు పావలా వడ్డీ రుణాల ద్వారా రూ.19.36 లక్షలు మహిళా సంఘాలకు చెందిన ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. గ్రామంలో మద్యపాన నిషేదం పకడ్బందీగా అమలవుతుందన్నారు. సమావేశంలో ఏపీఎం అశోక్, సీసీ, సుల్తానా, వీవోఏ రాంచంద్రం నాయక్, గ్రామ సమైక్య సంఘం అధ్యక్షులు స్వప్న, లత పాల్గొన్నారు.

◆ **పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా శంకర్**

అల్లాదుర్గం(మెదక్): పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడుగా శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంతో పాటు పెద్దశంకరంపేట, రేగోడ్ మండలాల ఉద్యోగులు గురువారం జరిగిన ఎన్నికలకు హాజరయ్యారు. ప్రధాన కార్యదర్శిగా రమేశ్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు ప్రభాకర్, మాధవచారి, శేఖర్ ఎన్నికలను పర్యవేక్షించారు.

◆ **ర్యాలీని విజయవంతం చేయాలి**

నిజాంపేట (మెదక్): నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయ్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 16న ఆదివారం నిర్వహించే ర్యాలీ విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఇయూ అధ్యక్షుడు ఎల్లయ్య అన్నారు. ఈ మేరకు యూనియన్ కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాగరిక, రజిని, బాలకిషన్ సంధ్యారాణి, రాజయ్య, మన్మద పాల్గొన్నారు.

◆ **పెండింగ్ పనులను పూర్తిచేయాలి**

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తిలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని పీఈఆర్ ఈఈ సత్యనారాయణరెడ్డి తెలిపారు. గురువారం వెల్దుర్తిలో రోడ్డువెడల్పులో భాగంగా స్థలాలు కోల్పోయిన బాధితులకు కేటాయించిన డబుల్ బెడ్ రూంలను డీఈ అమరేశ్వర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 గృహాలకు సంబంధించి కిటికీలకు అద్దాలు బిగించాల్సి ఉందన్నారు. హెచ్ బ్లాక్‌లో అసంపూర్తిగా ఉన్న పనులు గుర్తించి వాటిని వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని డీఈ, ఏఈలను ఆదేశించారు. డబుల్ బెడ్‌రూంల వద్ద విద్యుత్ సరఫరా కోసం రూ.8లక్షలతో ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు పాల్గొన్నారు.

◆ **కిట్ల పంపిణీ**



నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో బోదకాలు వ్యాధిగ్రస్తులకు గురువారం వైద్య ఆరోగ్యశాఖ ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరిప్రియ ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కుమారస్వామి, ఎంపీటీసీ పప్పుల లహరి, ఆశాకార్యకర్తలు లక్ష్మి, అనిత, బాలమణి పాల్గొన్నారు.